www.pengundailynews.com

# పెన్ గన్

తెలుగు దిన పత్రిక




Published from : Hyderabad హైదరాబాద్ సంపుటి :10 సంచిక :164 గురువారం 16 జనవరి 2025 పేజీలు :05 వేల : 5.00

వారం వర్జ్యం:

తదియ

గురువారం, సూర్యోదయం: 6.49, సూర్యాస్తమయం: 6.02, శ్రీ క్రోధి నామ సంవత్సరం, ఉత్తరాయణం, హేమంత ఋతువు, పుష్యమాసం, కృష్ణపక్షం, తదియ: తె.4.01, ఆశ్లేష: ఉ.11.50, వర్జ్యం: రా.12.29ల 2.10కు, రాహుకాలం ప.1.30ల 3.30కు, యమగండ కాలం: ఉ.6.00ల 7.30కు, దుర్ముహూర్తం: ఉ.10.33ల 11.18కు, పునః.3.020 3.475.



పిరియడ్స్ అన్నా పట్టించుకోరు..

సైన్మాలో..

**చలికాలం**

| | కనిష్ఠం' | గరిష్ఠం |
|---|---|---|
| కొత్తగూడెం | 12.0 | 30.0 |
| ఆసిఫాబాద్ | 13.3 | 30.3 |
| ములుగుజి | 13.7 | 28.4 |
| రంగారెడ్డి | 14.1 | 30.3 |
| భూపాలపల్లి | 14.3 | 28.4 |
| ఖమ్మం | 14.4 | 31.2 |
| వరంగల్ | 14.5 | 27.5 |
| మహబూబాబాద్ | 14.9 | 30.2 |
| నల్లగొండ | 15.0 | 29.0 |
| భువనగిరిజి | 15.1 | 30.0 |

**కోడిగుడ్ల ధరలు**

**హెూల్ నెక్ / రిటైల్ 5.50**

హైదరాబాద్ 490-00

వరంగల్ 492-00

డజను గుడ్లు రూ.72-00



**బులియన్ ధరలు**



హైదరాబాద్

(24క్యారెట్లు) 80,070

(22క్యారెట్లు) 73,400

**వెండి** (కేజీ)

హైదరాబాద్

1,01,000



**కొంటె కోణం**




గోమాత...

మా భూభారతిని చల్లగా చూడు...

# కేటీఆర్‌కు ఎదురుదెబ్బ!

**సుప్రీంలోనూ బెడిసికొట్టిన ఫార్ములా**

**క్వాష్ పిటిషన్ కొట్టివేత..**
**పిటిషన్ ఉపసంహరణకు అనుమతి**






హైదరాబాద్, జనవరి 16 ( పెన్ గన్ న్యూస్ ) : ఫార్ములా ఈ రేసు కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావుకు సుప్రీ కోర్టులో చుక్కెదురైంది. హైకోర్టులో దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ను కొట్టేయ డంతో సుప్రీం కోర్టును ఆశ్రయించి నప్పటికీ ఉపశమనం లభించలేదు. ఏసీబీ నమోదుచేసిన కేసును కొట్టేయా లన్న కేటీఆర్ అభ్యర్థనను సుప్రీం కోర్టు తోసిపుచ్చింది. ఏ దశలోనూ కేటీఆర్ ఎఫ్ ఐఆర్ను కొట్టేసేందుకు సుప్రీం కోర్టు సమ్మతించలేదు. లలితకుమారి, చరణ్ సింగ్ కేసుల్లో ఘటన జరిగిన చాలా కాలానికి నిందితులపై కేసు నమోదు చేయడానికి వీల్లేదంటూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు లను ఉదహరించినప్పటికీ అవి కేసును కొట్టేసేందుకు ప్రామాణికం కాదని తేల్చిచెప్పింది. నేరపూరిత ప్రవర్తనకు పాల్పడిన ట్లుగా అభియోగాలు లేనప్పుడు - తరువాయి 2 లో..

ఎన్నికల తరుణంలో...

## కేజ్రీవాల్‌ను విచారించేందుకు కేంద్ర హెూంశాఖ అనుమతి



న్యూఢిల్లీ, జనవరి 16 ( పెన్ గన్ న్యూస్ ) : ఢిల్లీ ఎక్సైజు విధానంలో అరవింద్ కేజీవాల్ను విచారణ చేయడానికి ఎన్ఫోర్స్మెంట్ డైరెక్ట రేట్ (ఇడి) కు కేంద్ర హెూంమంత్రిత్వశాఖ అనుమతి అభించింది. ఢిల్లీ రాష్ట్ర అసెంబ్లీకి మరో ఇరవై రోజుల్లో పోలింగ్ జరగనున్న తరుణంలో ఇ డి ఈ విషయం వెల్లడించింది. ఎక్సైజు విధానంలో అవినీతికి పాల్పడి ఆ ధనాన్ని లెక్కల్లో చూపించకుండా అక్రమంగా ఇతర మార్గాల్లో తరలించారని, ఆర్థిక అక్రమాలకు పాల్పడ్డారని కేజీవాల్పై అభియోపత్రం ద్వారా న్యాయస్థానంలో విచారణను ముందుకు తీసుకు వెళ్ళడానికి వీలుగా కేజ్రీవాల్ను విచారణ చేసేందుకు కేంద్ర హెూం శాఖ ఈ అనుమతి మంజూరు చేసిందని అధికారులు బుధవారం నాడు చెప్పారు. లోక్సభ ఎన్నికల సమయంలో కూడా కేజ్రీవాల్కు ఇదే పరిస్థితి ఎదురైంది. ఇప్పుడు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల సమ యంలో కూడా ఆయనకు మళ్ళీ అదేపరిస్థితి తీసు కువచ్చారు. - తరువాయి 2 లో..

# తెలంగాణకు నీటి కేటాయింపులలో బలమైన వాదనలు

- ఐఎస్ఆర్డబ్ల్యూడిఎ - 1956 సెక్షన్ 3ని పరిగణనలోకి తీసుకోవాలి
- గోదావరి-బనకచర్లపై అభ్యంతరాలతో జలశక్తి మంత్రి, ఎపి ముఖ్యమంత్రికి లేఖలు
- పోలవరం ముంపుపై నిర్దేశిత సమయంలో ఐఐటితో అధ్యయనం
- నీటి పారుదల శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్, జనవరి 16 ( పెన్ గన్ న్యూస్ ) : కృష్ణా నదీ జలాల విషయంలో రాష్ట్రానికి ప్రయోజనం చేకూరేలా ట్రైబ్యునల్ (కేడబ్ల్యూడీటీ-11) ఎదుట బలమైన వాదనలు వినిపించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. తెలంగాణకు అంతర్రాష్ట్ర నదీ జలాల వివాద చట్టం (ఐఎస్ఆర్డబ్ల్యూడీఏ)-1956 సెక్షన్ 3 ప్రకారం నీటి కేటాయింపులు జరిపేలా వాదనలు ఉండాలన్నారు. రాష్ట్ర నీటి పారుదల శాఖపై ఆ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , ఇతర మంత్రులు, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి గారు ఢిల్లీలోని తన అధికారిక నివాసంలో జరిగిన సమావేశంలో సమీక్షించి, అధికారులకు పలు సూచనలు చేశారు.. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం (ఏపీఆర్ఏ)-2014లోని సెక్షన్ 89 ప్రకారం ప్రాజెక్టులవారీగా నీటి కేటాయింపులు చేపట్టాలి. ఏపీఆర్ఏ ప్రకారం ఏర్పాటైన అపెక్స్ కౌన్సిల్ సైతం సెక్షన్ 3 ఆధారంగా నీటి పంపకాలు రెండు రాష్ట్రాల మధ్య చేపట్టాలని సూచించింది. కేడబ్ల్యూడీటీ-11 తదుపరి విధివిధానాల (ఫర్దర్ టర్మ్ఆఫ్ రిఫరెన్స్)పై ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించినా అత్యున్నత న్యాయస్థానం ఎటువంటి స్టే ఇవ్వదు. ఎటువంటి అనుమతులు లేకుండా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గోదావరి-బానకచర్ల అనుసంధాన ప్రాజెక్టు చేపట్టడంపై కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్ గారు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తో పాటు గోదావరి, కృష్ణా నది యాజమాన్య బోర్డులకు (జీఆర్ఎంబీ, కేఆర్ఎంబీ) తెలంగాణ తరపున అభ్యంతరాలు తెలుపుతూ లేఖలు రాయాలి. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం రెండు రాష్ట్రాల్లో ఏ రాష్ట్రమైనా, ఏ నదిపైనైనా ప్రాజెక్టు నిర్మించాలంటే జీఆర్ఎంబీ, కేఆర్ఎంబీలతో పాటు పొరుగు రాష్ట్రానికి సమాచారం ఇవ్వాలనే విషయాన్ని లేఖల్లో ప్రస్తావించాలి. పోలవరం ప్రాజెక్టుతో భద్రాచలం ముంపు విషయంపై హైదరాబాద్ ఐఐటీతో అధ్యయనం చేయించే అంశాన్ని నిర్దేశిత సమయంలో పూర్తి చేయించాలి. సమ్మక్క సారక్క బ్యారేజీ, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలకు అనుమతులు సాధించే ప్రక్రియను వేగవంతం చేయాలి. ఈ సమీక్షలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు , పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు(నీటి పారుదల) ఆదిత్యనాథ్ దాస్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# స్థానిక సమరానికి సన్నద్ధం

**- పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లలో అధికారులు - కొనసాగుతున్న బ్యాలెట్ల ముద్రణ**
**- క్యాడర్ను సమాయత్తం చేస్తున్న రాజకీయ పార్టీలు - రిజర్వేషన్లపై ఉత్కంఠ**

ఖమ్మం,జనవరి 16 ( పెన్ గన్ న్యూస్ ) : గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధమవుతుంది. ఎన్నికల ఏర్పాట్లలో అధికార యంత్రాంగం నిమగ్నం కాగా స్థానిక ఎన్నికల్లో విజయం సాధించేందుకు రాజకీయ పార్టీలు క్యాడర్ను సమాయత్తం చేస్తున్నాయి. జనవరి 30 నాటికి గ్రామ పంచాయతీల పదవీ కాలం ముగిసి ఏడాది పూర్తవుతుంది. ఏడాది కాలంగా గ్రామ పంచాయతీల్లో పలు సమస్యలు తిష్ట వేశాయి. కేంద్ర ప్రభుత్వం స్థానిక సంస్థలకు కేటాయించే నిధులు, స్థానికంగా నెలకొన్న ఇబ్బందుల దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ ఎన్నికలను పూర్తి చేయాలని ఆ దిశగా కార్యాచరణను వేగ వంతం చేసింది. ఇప్పటికే గ్రామ పంచాయతీల వారీగా తుది ఓటరు జాబితాను ప్రకటించారు. ప్రస్తుతం ప్రకటించిన జాబితా

2



పెన్ గన్
గురువారం 16 జనవరి 2025

# కేటీఆర్‌కు ఎదురుదెబ్బ!

**మొదటిపేజీ తరువాయి** చట్టంలోని 13(1) (ఎ) సెక్షన్ కింద కేసు పెట్టడానికి వీల్లేదన్న వాదనను సైతం తోసిపుచ్చింది. ఫార్ములా ఈ రేసు ఒప్పందం చేసుకున్న సంస్థ, హెచ్ఎండీఏ ఇక్కడే ఉన్నాయని, వాళ్లపై కేసు పెట్టకుండా ఆనాటి మంత్రిగా ఉన్న పిటిషనర్ కేటీర్ పై ఎఫ్ఎస్ఐఆర్ నమోదు చేయడం చెల్లదంటూ చేసిన వాదనను కూడా కొట్టివేసింది. ఒక్క రూపాయి కూడా పిటిషనర్ కేటీఆర్ తీసు కోనప్పుడు, ఒక్క రూపాయి కూడా మంత్రి గా కేటీఆర్ చెల్లించనప్పుడు అవినీతికి పాల్ప డ్డారంటూ ఫిర్యాదు ఆధారంగా ఏసీబీ 24 గంటల్లోగా ఎలాంటి దర్యాప్తు చేయకుం డానే ఎఫ్ఎస్ఐఆర్ నమోదు చేయడం చెల్లదన్న వాదన సైతం వీగిపోయింది. ఒక దశలో ధర్మాసనం కల్పించుకుని, 'అధికా రుల అవినీతి.. చెరువులో చేపలు నీళ్లు తాగుతాయా..?' అన్నట్టుందని ఘాటు వ్యాఖ్య చేసింది. ఎఫ్ఎఆర్ నమోదుచేసిన 24 గంటల్లోనే హైకో ర్టులో క్వాష్ పిటిషన్ వేశారా అని నిలదీసింది. పిటిషన్ ఉపసంహరణకు అను మతిస్తే తిరిగి హైకోర్టుకు వెళతామని న్యాయ వాది కోరగా, అందుకు కూడా సుప్రీం అంగీ కరించలేదు. కేటీఆర్ న్యాయవాది పలుసా ర్లు విజ్ఞప్తి చేసిన తర్వాత పిటిషన్ ను ఉపసం హరించుకునేందుకు అనుమతి మాత్రమే ఇచ్చింది. తిరిగి తెలంగాణ హైకోర్టులో పిటి షన్ వేసుకునేందుకు కేటీఆర్కు అనుమతివ్వ లేదు. కనీసం అప్పీల్ను పిటిషనర్ ఉపసం హరించుకునేందుకు అనుమతి ఇవ్వాలని కేటీఆర్ తరపు న్యాయవాది పలుమార్లు కోరారు. దీనికి ప్రభుత్వం తరపున న్యాయ వాది తీవ్ర అభ్యంతరం చెప్పారు. సుప్రీం కోర్టు కూడా 'మీకు (కేటీఆర్) ఆ స్వేచ్ఛ లేదు..' అని వ్యాఖ్యానించింది. పిటిషన్లోని పత్రాలు సరిగ్గా లేకపోయినా, సాంకేతికంగా ఏమైనా లోటుపాట్లు ఉన్నా పిటిషన్ ఉప సంహరణ స్వేచ్ఛ పిటిషనర్కు ఉంటుందని గుర్తు చేసింది. పలుసార్లు కేటీఆర్ న్యాయవాది కోరడంతో పిటిషన్ ఉపసంహరణకు అనుమతిస్తూనే అప్పీల్ వ్యాజ్యాన్ని కొట్టి వేస్తూ సుప్రీం కోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బేలా ఎం. త్రివేది, జస్టిస్ ప్రసన్న బి. వరాలే లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం బుధవారం తీర్పు వెలువరించింది. తొలుత పిటిషనర్ కేటీఆర్ తరపున సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది ఆర్యమ సుందరం వాదిస్తూ, తెలంగాణ రాష్ట్ర సర్కార్ కక్షపూరితంగా, రాజకీయ దురుద్దే శంతో, ఏకపక్షంగా ఫార్ములా ఈ రేసులో అక్రమాలు జరిగాయంటూ అవినీతి నిరో ధక శాఖ (ఏసీబీ) ద్వారా కేసు నమోదు చేసిందన్నారు. నిధుల దుర్వినియోగం అనేదే లేదని, అయినా అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 13(1)(ఎ) కింద కేసు నమోదు చేయడానికి వీల్లేదన్నారు. ఒక్క రూపాయి కూడా పిటిషనర్ కేటీఆర్కు చెల్లిం చనప్పుడు ఆ సెక్షన్ కింద ఏసీబీ ఎఫ్ఎస్ఐఆర్ ఎలా చెబుతుందని నిలదీశారు. ఒక్క నయా పైసా లావాదేవీలతో పిటిషనర్కు సంబంధం లేనప్పుడు అవినీతి జరిగిపో యిందని ముందే ఒక నిర్ణయానికి ఎలా వస్తారని నిగ్గదీశారు. ప్రభుత్వం చెప్పినట్లుగా అభియోగాలన్నీ కాసేపు నిజమేనని అనుకు న్నప్పుడు నిధులు పొందిన సంస్థను గానీ, ఒప్పందం చేసుకున్న హెచ్ఎండీఏను గానీ నిందితులుగా ఎందుకు చేర్చలేదనే ప్రశ్నను సంధించారు. విదేశీ సంస్థకు నిధుల చెల్లిం పులు, ఆర్థిక శాఖ అనుమతి లేకుండా రూ.54 కోట్ల చెల్లింపులు జరిగాయనే అభి యోగానికి, సదరు 13(1)(ఎ) సెక్షన్ ను ఏవిధంగా సంబంధమో అర్థం కావడం లేద న్నారు. ఫార్ములా ఈ రేసు నిర్వహణ వల్ల ప్రభుతానికి రూ.700 కోట్ల మేరకు లబ్ధి చేకూరిన విషయానికి పాలక ప్రభువులు తిలోదకాలు ఇచ్చేశారని తప్పుపట్టారు. ఏ విధంగా చూసినా, ఒకవేళ తప్పుడు కుట్ర కేసులోని ఆరోపణలు నిజమేనని అను కున్నా కూడా పీసీ యాక్ట్ సెక్షన్ 13(1) (ఎ) సెక్షన్ కింద కేసు పెట్టడానికి నేరపూరిత ప్రవ ర్తన పిటిషనర్కు ఎక్కడా లేదన్నారు. ఒక్క ఆధార ం ఏసీబీ దగ్గర లేకపోయినప్పటికీ ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న పిటిష నర్ కేటీఆర్ను ఇబ్బందులకు గురిచేయాలనే ప్రభుత్వ దురుద్దేశమన్నారు. స్పాన్సర్స్ వెళ్లి పోవడంతో ప్రభుత్వానికి ఆర్థికంగా నష్టం రాకూడదనే ఆనాటి మంత్రి హోదాలో పిటి షనర్ చొరవ తీసుకుని ఫార్ములా ఈ రేసు కొనసాగేలా చేయడమే నేరమా అని ప్రశ్నించారు. ఒక్కసారి ఎఫ్ఎస్ఐఆర్ను చూస్తే అన్నీ అర్థం అవుతాయన్నారు. అవినీతిని ఉందం టూ వర్తించని 13(1)(ఎ) సెక్షన్ కింద కేసు నమోదు చెల్లదన్నారు. తప్పు చేయలేదని ఎలా చెబుతారు.. డిసెంబర్ 18న కేసు ఫైల్ అయితే.. 24 గంటల్లోనే ఎఫ్ ఐఆర్ను కొట్టేయాలని కేటీ ఆర్ కోర్టును ఆశ్రయించారని ప్రభుత్వ తరపు సీనియర్ అడ్వొకేట్ ముకుల్ రోహిత్గా వాదిం చారు. వెంటనే ప్రొటెక్షన్ తెచ్చుకున్నారని చెప్పారు. దర్యాప్తు చేసేందుకు టైం ఇవ్వకుం డానే.. తప్పు చేయలేదని ఎలా చెబుతారని ప్రశ్నించారు. దీనిపై సుందరం వాది స్తూ.. హెచ్ఎండీఏ సాయంత్రం 5:30కు కంప్లైంట్ చేస్తే, మరుసటి రోజు ఉదయమే ఎఫ్ఎస్ఐఆర్ నమోదు చేశారని వాదించారు. లీడర్ ఆఫ్ అపోజిషన్ను అరెస్ట్ చేయాలని, ఇబ్బంది పెట్టాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఉందని ఆరో పించారు. అందువల్లే తాము కోర్టుకు వచ్చామన్నారు. పీసీ యాక్ట్ ప్రకా రం చరణ్ సింగ్ దాఖలైన కేసులో ఆచితూచి వ్యవహ రించి, ఎఫ్ఎస్ఐఆర్ ఫైల్ చేయాలని గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులను ఉటంకిం చారు. ఇందుకు రోహిత్గా బదులిస్తూ.. ఈ కేసు వ్యవహారంలో గవర్నర్ అనుమతి తీసు కున్నామని తెలిపారు. గవర్నర్ అన్ని అంశాలను పరిశీలించిన తర్వాతే అనుమతి ఇచ్చారని కోర్టుకు నివేదించారు. మధ్యలో జస్టిస్ బేలా ఎం త్రివేది స్పంది స్తూ.. ఈ ఎఫ్ ఐఆర్ను క్వాష్ చేసేందుకు చరణ్ సింగ్ కేసు ఉదాహరణగా తీసుకోలేమని స్పష్టంచేశారు. ఎఫ్ఐఆర్ను కొట్టేయాలని ఎలా కోరతారు? నిజానిజాలు తేలాలంటే ఇది విధానమే కాదని సుందరం అన్నారు. లీలావతి, చరణ్ సింగ్ కేసుల్లో సుప్రీం కోర్టు జారీ చేసిన తీర్పులకు విరుద్ధంగా ఫార్ములా ఈ రేసులో తీవ్ర జాప్యంతో ఏసీబీ కేసు నమోదు చేసిం దన్నారు. పీసీ యాక్ట్ కింద కేసు నమోదులో జాప్యం జరిగితే ఆచితూచి వ్యవహరించా లన్న సుప్రీం కోర్టు మార్గదర్శకాలను ఉల్లంఘించారన్నారు. గత డిసెంబర్ 18న సాయంత్రం 5.30 గంటలకు ఫిర్యాదు అందితే, ఆ తర్వాత రోజునే ఏసీబీ ఎఫ్ఎస్ఐఆర్ నమోదు చేయడం చెల్లదన్నారు. ఫిర్యాదు అందాక ఎలాంటి దర్యాప్తు చేయకుండానే ఆఘమేఘాలపై కేసు నమోదు చేశారన్నారు. ఇలా చేయడం చరణ్ సింగ్, లీలావతి కేసుల్లో సుప్రీం కోర్టు వెలువరించిన తీర్పు లను కాలరాయడమేనని చెప్పారు. ఈ కారణంగా కేసును కొట్టేయాలని లేదని న్యాయమూర్తి జస్టిస్ త్రివేది అన్నారు. ఈ దశలో ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయ వాది ముకుల్ రోహిత్ కల్పించుకుని, హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసి కొంత కాలం మధ్యంతర ఉత్తర్వులు పొందారని చెప్పారు. ఎఫ్ఎస్ఐఆర్ నమోదు చేసిన 24 గంటల్లోనే హైకోర్టు వెళ్లి మధ్యంతర ఉత్త ర్వులు పొందారని చెప్పారు. ఎఫ్ఎస్ఐఆర్ దశలో కేసు విచారణ జరగకుండా కొట్టేయా లని పిటిషనర్ కోరడం చట్ట వ్యతిరేకమ న్నారు. చరణ్ సింగ్ మరో కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన ఉత్తర్వులు ఈ కేసులో వర్తించవన్నారు. ఫార్ములా ఈ రేసు అక్ర మాలపై సమాచారం అందాక అధికారులు లోతుగా పరిశీలన, అధ్యయనం చేశాక ఒక నిర్ధారణకు వచ్చారని, ఆ తర్వాత గవర్నర్ నుంచి చట్ట ప్రకారం అనుమతి పొందాకే ఏసీబీ కేసు నమోదు చేసిందన్నారు. రేసింగ్ పేరుతో ఇష్టానుసారంగా డబ్బు చెల్లింపులు జరిపి, ఆపై అదేదో ప్రజాశ్రేయస్సు కోసమ న్నట్లుగా చెప్పుకోడానికి వీల్లేదన్నారు. ఏసీబీ లోతుగా దర్యాప్తు చేసి చెల్లించిన నిధులు ఎక్కడికి వెళ్లాయో, ఆక్కడి నుంచి ఇంకెవరికి ముట్టాయో తేలాల్సివుందన్నారు. పిటిష న న్ను వాపస్ తీసు కునేందుకు కూడా వీల్లేదని, సుప్రీంకోర్టు తగిన ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. ఇరుపక్షాల వాదనల తర్వాత సుప్రీం కోర్టు, కేటీఆర్ న్యాయవాది వినతి మేరకు పిటిషన్ ఉపసంహరణకు అనుమతిస్తూనే ఆయన వేసిన ఎస్ఎల్పీని కొట్టివేస్తూ తుది తీర్పు వెలువరించింది. సుప్రీంకోర్టు వెలువరించిన తాజా తీర్పులో ఏసీబీ ఫార్ములా ఈ రేసుపై దర్యాప్తునకు న్యాయపరంగా అడ్డంకులు అన్నీ తొలగిపో యినట్లయ్యింది. ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దర్యాప్తునకు కూడా అవరోధాలు లేనట్లేనని న్యాయ నిపుణులు చెబుతు న్నారు. ఫార్ములా ఈ రేసు లో మొదటి నిందితుడిగా కేటీఆర్ కేసు విచారణను ఎదు ర్కొనడమే మిగిలిన ఏకైక మార్గమని రాజకీయ పండితులు చెబుతున్నారు.

## స్థానిక సమరానికి సన్నద్ధం

ప్రకారమే ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. కొన్ని చోట్ల అదనపు జాబితా కూడా తయారు కావచ్చు. అర్హులైన ఓటర్లు దరఖాస్తు చేసుకునేందుకు మరి కొంత సమయం ఉండడంతో అదనపు జాబితా ఉండే అవకాశం ఉంది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు అందిన వెంటనే అధికార యంత్రాంగం తమ పని తాము చేసుకు పోతున్నారు. ప్రైవేటు ముద్రణాలయాలలో బ్యాలెట్లను ముద్రిస్తు న్నారు. పంచాయతీ సర్పంచ్ అభ్యర్థులకు పింక్ కలర్ బ్యాలెటు, వార్డులకు సంబంధించి తెలుపు రంగు బ్యాలెట్ను ముద్రిస్తున్నట్లు సమాచారం. ఖమ్మం జిల్లాలో 589 గ్రామ పంచాయతీలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 479 గ్రామ పంచాయతీలకు ఎన్ని కలు నిర్వహించేందుకు సర్వం సిద్ధమవుతుంది. ఇటీవల కాలంలో కొన్ని గ్రామ పంచాయతీలను నూతనంగా ఏర్పాటు చేయగా ఖమ్మంజిల్లాలో కొన్ని గ్రామ పంచాయతీలను కలిపి ఏదులాపురం మున్సిపాలిటీని ఏర్పాటు చేశారు. కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పా టుతో కొన్ని గ్రామ పంచాయతీలు కార్పోరేషన్లో విలీనమయ్యే అవకాశం ఉంది. అధికార యంత్రాంగం ఏర్పాట్లలో ఉండగా రాజకీయ పార్టీలు క్యాడర్ను సమాయత్తం చేస్తున్నాయి. శాసన సభ, పార్లమెంటు ఎన్నికల తర్వాత జరుగుతున్న ఎన్నికలు కావడం స్థానికంగా గెలిస్తేనే రాజకీయంగా పట్టు ఉంటుందన్న భావన నేతల్లో ఉండడంతో గ్రామాల్లో సభలు, సమావేశాలు నిర్వ హించి గెలుపోటములపై జోరుగా చర్చలు చేస్తున్నారు. ఆర్థిక, అంగ బలమున్న అభ్యర్థులను రంగంలోకి దించేందుకు రాజకీయ పార్టీలు ఆలోచనలు ప్రారంభించాయి. గతంలో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అత్యధిక స్థానాలను గెలుచుకున్నది. అప్పుడు కాంగ్రెస్ ప్రాతినిథ్యం వహిం చిన మధిర, భద్రాచలం నియోజక వర్గాల్లోనూ బిఆర్ఎస్ పార్టీయే ఎక్కువ స్థానాలను కైవసం చేసుకుంది. ఈసారి పరిస్థితి కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉంటుందన్న భావన వ్యక్తమవుతుంది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉండడం ఉమ్మడి జిల్లాలో 10 స్థానాల్లో తొమ్మిది స్థానాల్లో అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన వారే శాసన సభ్యులుగా ఉండడంతో స్థానిక ఎన్నికల్లో ఫలితాలు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపే అవకాశం ఉంది. బిఆర్ఎస్ కూడా బలమైన స్థానాల్లో గెలుపొంది తమ పట్టు పోలేదని నిరూపించుకో వడానికి ప్రయత్నం చేస్తున్నప్పటికీ నాయకత్వ స్థాయిలో ఐక్యతను తీసుకు రావడంలో పార్టీ బాధ్యులు విఫలమవుతున్నారన్న అపవా దును మూటకట్టుకుంటున్నారు. వామపక్షాలు తమకు బలమైన స్థానాల్లో పోటీ చేసి మిగిలిన స్థానాల్లో తమ అనుకూలురికి మద్దతు ఇవ్వాలని అదే రీతిలో మద్దతు పొందాలని ఆలోచనలు చేస్తు న్నాయి. ఉమ్మడిజిల్లాలో గణనీయమైన బలం కలిగిన వామపక్షాల నిర్ణయం స్థానిక ఎన్నికల్లో కీలకం కానుంది. రిజర్వేషన్లపై ఉత్కంఠ : గ్రామ పంచాయతీ సర్పంచ్ స్థానాల రిజర్వేషన్కు సంబంధించి తీవ్ర ఉత్కంఠ నెలకొంది. గత ప్రభుత్వం 2018 పంచాయతీరాజ్ చట్టం సవరణ ప్రకారం ఒక రిజర్వేషన్ ను రెండు పర్యాయాలు కొనసాగే విధంగా చట్టం చేసింది. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆ చట్టాన్ని సవరించడంతో గ్రామ పంచాయతీలు ఎంపిటిసిలకు సంబంధించి రిజర్వేషన్ మారనుంది. రిజర్వేషన్ తేలితే తప్ప అభ్యర్థుల ఎంపిక పూర్తయ్యే అవకాశం లేదు. ఏ వర్గానికి రిజర్వేషన్ వస్తుందో ఆ వర్గంలో ఉన్న ప్రధాన అభ్యర్థులను ఎంపిక చేయాల్సి ఉండడంతో రాజకీయ పార్టీలు రిజర్వేషన్ల ప్రకటన కోసం ఎదురు చూస్తున్నాయి. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బిసిలకు కేటాయించే స్థానాల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. అది ఏ మేరకు పెంచుతారు ఎలా అన్న దానిపై స్పష్టత లేదు. మొత్తంగా రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తయితే స్థానిక సమరం మరింత వేడెక్కే అవకాశం ఉంది. గ్రామ పంచాయతీ ఎన్నికలు ముగిసిన వెంటనే ఎంపిటిసిలు జెడ్పిటిసిలు, మున్సిపాలిటీలు ఎన్నికలు జరగాల్సి ఉంది. ఫిబ్రవరి మాసంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పదవి కాలం కూడా పూర్తి కానుంది. వాటికి కూడా ఎన్నికలు నిర్వహించే ఉంది.

## కేజ్రీవాల్ను విచారించేందుకు కేంద్ర హోంశాఖ అనుమతి

ఎన్నికలకు ముందుగా కేజ్రీవాల్ను ఫెడరల్ ఏజన్సీ అధికారులు అరెస్టు చేశారు. పిఎంఎల్ఏ ప్రత్యేక న్యాయస్థానం ఎదుట ఆయనను హాజరుపరిచారు. ఢిల్లీ మద్యం విధానాన్ని రూపొందించడంలో ఆర్థిక అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై పిఎంఎల్ఏ చట్టం కింద కేజీవాల్ను విచారణ చేయడానికి ఇ డి కి కేంద్ర హోంశాఖ అనుమతి అవసరం. వ్యక్తిగతంగాను, ఆమ్ ఆద్మీ పార్టీ వ్యవస్థాపకుడుగాను ఆయనపై వచ్చిన ఆరోపణలను ఈ పేరుతో విచారణ చేస్తారు. ఈ అవినీతి కేసులో కేజ్రీవాల్న కీలక సూత్రధారిగా ఇ డి పేర్కొంది. ఢిల్లీ ప్రభుత్వంలో మంత్రితో, ఆమ్ ఆద్మీపార్టీలో ముఖ్య నాయకులతో ఆయన కుమ్మక్కు అయ్యారని, ఉద్దేశపూర్వకంగా ధనలాభం కోసం ఎక్సైజు విధానాన్ని కొంతమం దికి అనుకూలంగా తయారు చేశారన్నది కేంద్ర దర్యాప్తు సంస్థల ప్రధాన ఆరోపణ. ఆమ్ ఆద్మీపార్టీ అనే రాజకీయపార్టీ భారతదేశ పౌరులతో కూడిన వ్యక్తిగత సంఘమని అందువల్ల ప్రజాప్రాతినిధ్య చట్టం కింద పిఎంఎల్ఏ చట్టంలోని సెక్షన్ 70 కింద ఈ పార్టీ "కంపెనీ" విభాగం కేటగిరీలోకి వస్తుందని ఇ డి తొలుత నిర్వచించింది. కేజ్రీవాల్ ఈ కంపెనీకి అంటే ఆప్ పార్టీకి ఇన్చార్జిగా, ప్రధాన నాయకుడుగా, కన్వీనర్గా ఉన్నారని, ఆయన పార్టీ పిఎంఎల్ఏ చట్టం కింద నేరానికి పాల్పడిందని, అందువల్ల అవినీతి సొమ్మును అక్రమ మార్గాల్లో తరలించారన్న నేరంపై ఆయన శిక్షార్హుడనీ ఇ డి ఇంతకుముందే నిర్వచించింది. 2021-22 సంవత్సరంలో ఈ ఎక్సైజు విధానాన్ని కేజీవాల్ ప్రభుత్వం రూపొందించింది. ఢిల్లీ లెఫ్టి నెంట్ గవర్నర్ వి.కె. సక్సేనా సిఫార్సు మేరకు సిబిఐ ఈ కేసును విచా రణకు తీసుకుంది. ఈ ఎక్సైజు విధానానికి అసెంబ్లీ ఆమోదంగానీ, లెఫ్టినెంట్ గవర్నర్ ఆమోదంగానీ లేవని కూడా కేంద్ర దర్యాప్తు సంస్థలు ఆరోపించాయి. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకుని 2022 ఆగస్టు 17వ తేదీన సిబిఐ ఎఫ్ఐఆర్ దాఖలు చేసింది. సిబిఐ ఎఫ్ఎస్ఐఆర్ను ఆధారంగా తీసుకుని ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ 2022 ఆగస్టు 22వ తేదీన ఈ అవకతవకలపై దర్యాప్తు చేసేందుకు మనీ లాండరింగ్ చట్టం కింద కేసు నమోదు చేసింది.

## తెలంగాణ హైకోర్టుకు నలుగురు కొత్త జడ్జీలు




హైదరాబాద్, జనవరి 16 ( పెన్ గన్ న్యూస్ ) : తెలంగాణ హైకోర్టుకు నలుగురు కొత్త న్యాయమూర్తులను నియమిస్తూ రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు రాష్ట్రపతి కార్యాలయం బుధవారం ప్రకటన విడుదలచేసింది.. సీనియర్ న్యాయవాదులైన జస్టిస్ రేణుక యర, జస్టిస్ నర్సింగ్ రావు నందికొండ, జస్టిస్ తిరుమల దేవి, జస్టిస్ మధుసూదన్ రావును రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము నియమించారు.. జస్టిస్ రేణుక యర, జస్టిస్ నర్సింగ్ రావు నందికొండ, జస్టిస్ తిరుమల దేవి, జస్టిస్ మధుసూదన్ రావు పేర్లను ఇటీవల సుప్రీంకోర్టు కొలిజియం సిఫార్సు చేయగా.. రాష్ట్రపతి ఆమోద ముద్రవేశారు. తెలంగాణ హైకోర్టుకు కొత్త జడ్జిల నియమించేందుకు సుప్రీంకోర్టు కొలీజియం జనవరి 11న సమావేశంలో ఈ నలుగురి పేర్లను ఫైనల్ చేసింది.. అనంతరం కొలీజియం రాష్ట్రపతి సిఫార్సు చేసినట్లు ప్రకటనలో తెలిపింది..తెలంగాణ హైకోర్టు కొత్త న్యాయమూర్తులుగా జస్టిస్ రేణుక యర, జస్టిస్ నర్సింగ్ రావు నందికొండ, జస్టిస్ తిరుమల దేవి, జస్టిస్ మధుసూదన్ రావు నియామకం పట్ల.. పలువురు కొత్తగా నియామకం అయిన జడ్జీలకు శు భాకాంక్షలు తెలిపారు.

## వరుసగా రెండో రోజు లాభాల్లో ముగిసిన మార్కెట్లు




దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా రెండో రోజు లాభాల్లో ముగిశాయి. ఈ ఉదయం లాభాల్లో ప్రారంభమైన మార్కెట్లు చివరి వరకు అదే బాటలో పయనించాయి. ఈరోజు ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 224 పాయింట్లు లాభపడి 76,724 వద్ద ముగిసింది. నిఫ్టీ 37 పాయింట్లు పుంజుకుని 23,213 వద్ద స్థిరపడింది. బీఎస్ఈ సెన్సెక్స్ టాప్ గెయినర్స్: జొమాటో (4.36%), ఎన్టీపీసీ (3.35%), పవర్ గ్రిడ్ కార్పొరేషన్ (3.03%), కొటక్ బ్యాంక్ (2.29%), మారుతి (1.69%).మహీంద్రా అండ్ మహీంద్రా (-2.91%), బజాజ్ ఫిన్ సర్వ్ (-2.27%), బజాజ్ ఫైనాన్స్ (-2.16%), యాక్సిస్ బ్యాంక్ (-2.14%), టాటా మోటార్స్ (-0.93%).

## రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు




కోహిర్,జనవరి 16 ( పెన్ గన్ న్యూస్ ) : రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని కోహీర్ ఎస్ఐ గోపతి సతీష్ పేర్కొన్నారు.బుధవారం కోహీర్ మండలంలోని సజ్జాపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, జహీరాబాద్ అసెంబ్లీ కాంగ్రెస్ నాయకులు కె.ప్రసాద్ రెడ్డి,రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రత్యేకంగా తయారు చేసిన వేగ నియంత్రణ డ్రమ్స్ పరికరాలను కోహీర్ ఎస్ఐకి అందజేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్ఐ మాట్లాడుతూ..ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలను పాటించాలన్నారు.రోడ్డు ప్రమాదాలు జరగడానికి ప్రధాన కారణం అతివేగమేనని ఆయన పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉండాలంటే వాహనాల వేగా నియంత్రణ ఎంతో అవసరం అన్నారు.ప్రమాదాల నివారణ కొరకు ప్రసాద్ రెడ్డి స్వచ్ఛందంగా వేగా నియంత్రణ పరికరాలు అందజేయడం పట్ల ప్రసాద్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు.అనంతరం స్థానిక ప్రజలు ప్రసాద్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త,జహీరాబాద్ అసెంబ్లీ కాంగ్రెస్ నాయకులు కె.ప్రసాద్ రెడ్డి,డీసీసీ ఉపాధ్యక్షుడు ముల్తానీ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రామలింగారెడ్డి, మాజీ జడ్పీటీసీ రాందాస్,కోహీర్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు రాథోడ్ వినోద్ కుమార్, నాయకులు చంద్రప్ప,అలీమ్,దుర్గ ప్రసాద్,మైసయ్య,ఏక్బాల్,సంజీవ్‌రావు, సాగర్ తదితరులు ఉన్నారు.

## రాజ్యాధికారమే అంతిమ లక్ష్యం

**- బిఎస్పీ జిల్లా అధ్యక్షులు శశికాంత్ గిర్కల**




సంగారెడ్డి ,జనవరి 16 ( పెన్ గన్ న్యూస్ ) : రాజ్యాధికారమే అంతిమ లక్ష్యమని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు శశికాంత్ గిర్కల అన్నారు. మహనీయుల సిద్ధాంతంను భవిష్యత్ తరాలకు ఇవ్వాలని అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జన కళ్యాణ్ దివస్ వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్బంగా జిల్లా కేంద్రంలో పార్టీ ఆధ్వర్యంలో ఫులే అంబేద్కర్ కాన్షీరాం చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. జన కళ్యాణ్ దివస్ బిఎస్పీ చీఫ్ బెహన్ కుమారి మాయావతి జన్మదినం సందర్బంగా కేక్ కట్ చేసి అనంతరం స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్, జిల్లా కార్యదర్శి వినయ్,పేస్కే కృష్ణ,పటాన్చెరు నియోజకవర్గ అధ్యక్ష్యుడు శ్రీశైలం,న్యాల్కల్ మండల అధ్యక్షులు సతీష్ ,నాయకులు జనార్దన్,సుధీర్,దర్శన్,ప్రశాంత్,రాములు,దేవదాస్,విజయ్,రాహుల్,శివ శంకర్, రాజు,జైపాల్, ఇతరులు పాల్గొన్నారు.

## ముగ్గులు వేసిన మహిళలకు బహుమతులు అందజేసిన కాంట్రాక్టర్ రాజు పటేల్



జహీరాబాద్,జనవరి 16 ( పెన్ గన్ న్యూస్ ) : సంక్రాంతి సందర్భంగా జహీరాబాద్ పట్టణంలోని మహేంద్ర కాలనీ,మంగపురం , మరియు పలు కాలనీలలో ముగ్గులు వేసిన పలువురు మహిళలకు బహుమతులు అందజేసిన, కాంట్రాక్టర్ రాజు పటేల్. ఈ సందర్భంగా పట్టణ ప్రజలకు సంక్రాతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందజేయాలి

**- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**

**- లబ్ధిదారుల ఎంపికలో ఫిర్యాదులు రావద్దు**

**- నిర్మాణం పూర్తయిన ఈ ఇండ్లను వెంటనే లబ్ధిదారులకు అందేలా చర్యలు చేపట్టాలి**

**- తహసిల్దార్లు, ఎంపీడీవోలు, వ్యవసాయ అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్**



సంగారెడ్డి ,జనవరి 16 ( పెన్ గన్ న్యూస్ ) : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డులో మంజూరు పథకాలు అర్హులైన పేదలకు అందేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. బుధవారం సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లాలోని, తహసిల్దార్ లు, ఎంపీడీవోలు, వ్యవసాయ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులను ద్వేషించి కలెక్టర్ మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డుల మంజూరు , ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు తదితర పథకాల లబ్ధిదారుల ఎంపికలో ఈ విధమైన ఫిర్యాదులు రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. సర్వేలో పెండింగ్ ఉన్న లబ్ధిదారుల వివరాలు సేకరించి తుది జాబితాను ఖరారు చేయాలని అధికారులకు సూచించారు. గతంలో నిర్మించి లబ్ధిదారులకు అందజేయని రెండు పడక గదుల ఇండ్లు వెంటనే లబ్ధిదారులకు అందజేసేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. సంపూర్తి ఇండ్ల నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. రెండు పడక గదుల ఇండ్ల వద్ద అవసరమైన మౌలిక వసతుల కల్పనకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. లబ్ధిదారుల ఎంపిక పూర్తి పరదర్శకతతో జరిగేలా గ్రామాలు వార్డులలో గ్రామ సభలు నిర్వహించి లబ్ధిదారుల వివరాలను చదివి వినిపించి లబ్ధిదారులను ఎంపిక చేయాలన్నారు.2025 జనవరి 26 న రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డులు అందించే కార్యక్రమాలు చెపుట్టనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమాల విజయవంతం కోసం రెవెన్యూ పంచాయతీరాజ్ వ్యవసాయ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. లబ్ధిదారుల ఎంపికలో ఇలాంటి రాజకీయ ప్రమేయం లేకుండా మానవతా దృక్పథంతో పథకాల ప్రయోజనాలు పేద ప్రజలకు అందేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. భూభారతి పోర్టల్ లో నమోదైన పట్టాదారులు మాత్రమే రైతు భరోసా పథకం కింద అందించే ఆర్థిక సహాయానికి అర్హులని కలెక్టర్ స్పష్టం చేశారు. వ్యవసాయ యోగ్యమైన భూములకే రైతు భరోసా అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు కలెక్టర్ తెలిపారు.మండల స్థాయిలో ఈ పథకం అమలుకు నోడల్ ఆఫీసర్ల సేవలు వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. తమ భూములకు సంబంధించి వివరాలను రైతుల నుంచి డిక్లరేషన్ తీసుకుంటే భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ఉంటుందని ఈ దిశగా ఆలోచన చేయాలని కలెక్టర్ అధికారులు సూచించారు.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలుకు కుటుంబాన్ని యూనిట్గా తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు ఈ పథకం కింద భూమి లేని పేద వ్యవసాయ కూలీ కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేయున్నట్లు తెలిపారు నిబంధనల ప్రకారం ఉపాధి హామీ కింద కనీసం 20 రోజులు పని చేసిన వారు లబ్ధిదారులుగా గుర్తించాలని కలెక్టర్ సూచించారు. జనవరి 26 నాటికి జిల్లాలోని మున్సిపాలిటీలు అన్ని గ్రామ పంచాయతీలలో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తి కావాలన్నారు. అధికారులు పూర్తి పారదర్శకతతో లబ్ధిదారుల ఎంపిక జరిగేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని కలెక్టర్ సూచించారు. గతంలో అమలుకు మార్గదర్శకాల మేరకు నూతన రేషన్ కార్డులు మంజూరు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు వన్ రేషన్ వన్ స్టేట్ గా రేషన్ కార్డులు జారీ ప్రక్రియలు చేపట్టాలని సూచించారు. వర్గాలకు రేషన్ కార్డుల ద్వారా అందించే ప్రయోజనాలు వారి కుటుంబాలను నిలబెడతాయని ఈ విషయంలో అత్యంత జాగ్రత్తలతో అధికారులు వ్యవహరించాలని కలెక్టర్ ఆదేశించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్క కుటుంబానికి రేషన్ కార్డు మంజూరు చేయాలన్నారు.ఈ వీడియో సమీక్ష సమావేశంలో, అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, పిడి డిఆర్డిఏ జ్యోతి, జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, జడ్పీ సీఈవో జానకి రెడ్డి, పిడి హౌసింగ్ చలపతిరావు రెవిన్యూ డివిజనల్ అధికారులు సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రెవరెండ్ జిబి గార్డెన్ డే అండ్ నైట్ క్రికెట్ టోర్నమెంట్ విజేతగా అల్లిపూర్ జట్టు




జహీరాబాద్ ,జనవరి 16 ( పెన్ గన్ న్యూస్ ) : జహీరాబాద్‌లోని రెవరెండ్ జిబి గార్డెన్ డే అండ్ నైట్ క్రికెట్ టోర్నమెంట్‌లో అల్లిపూర్ జట్టు విజేతగా నిలిచింది. ఫైనల్ మ్యాచ్‌లో అల్లిపూర్ జట్టు జహీరాబాద్ టౌన్ జట్టును ఓడించి విజయం సాధించింది.అల్లిపూర్ జట్టు టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసింది. 8 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 68 పరుగులు చేసింది.జహీరాబాద్ టౌన్ జట్టు ఈ లక్ష్యాన్ని ఛేదించే ప్రయత్నంలో 8 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 16 పరుగుల తేడాతో పరాజయం పాలైంది. అల్లిపూర్ జట్టు విజయం సాధించి రూ.55,555 నగదు బహుమతితో పాటు విజేత కప్‌ను సివిల్ జడ్జి శ్రీ సూరి కృష్ణ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ టోర్నమెంట్‌లో అల్లిపూర్ జట్టు ఆటగాడు హ్యాపీ పౌల్ తన అద్భుతమైన బ్యాటింగ్ మరియు బౌలింగ్ ప్రదర్శనతో మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డును పొందాడు. అతనికి రూ.3,333 నగదు మరియు టోపీని అందజేశారు.జహీరాబాద్ టౌన్ జట్టు రన్నర్-అప్ గా నిలిచి రూ.33,333 నగదు బహుమతితో రన్నర్ ట్రోఫీని అందజేశారు.నిర్వాహకులు ఇజ్రాయిల్ బాబి మాట్లాడుతూఈ సందర్భంగా టోర్నమెంట్ నిర్వాహకులు ప్రతి సంవత్సరం ఈ క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తామని ప్రకటించారు.వారు ఈ టోర్నమెంట్ యొక్క విజయవంతమైన నిర్వహణకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.సహకరించిన ప్రతి ఒక్కరికి మనఃపూర్వక కృతజ్ఞతలు. ఈ టోర్నమెంట్ అనేక మంది యువకులను ప్రోత్సహించి, క్రీడా స్ఫూర్తిని పెంపొందించడానికి ఎంతగానో సహాయపడింది.రాబోయే సంవత్సరాలలో కూడా దీనిని కొనసాగిస్తాం అని నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మెదడిస్ట్ సెంటర్ చర్చ్ ఫాస్టరేట్ కమిటీ సభ్యులు మెదడిస్ట్ సెంటర్ చర్చ్ ఫాస్టరేట్ కమిటీ సభ్యులు వినయ్ కుమార్,రతన్ రాజ్ వినయ్ కుమార్,రాంచందర్ అమృత్,ప్రవీణ్ కుమార్,ఆనందం పాస్టర్,అశోక్,దేవదాస్,మోసెస్,నిరంజన్,ఏఈ ప్రవీణ్ కుమార్,వార్డన్ సామెల్,వరాలు టీచర్,ఆనంద్ టీచర్,ఇమ్మానియేల్ టీచర్,మాచునూర్ రవీందర్, పాస్టర్ సామెల్,పాస్టర్ జాన్సన్,క్రీడాకారులను ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఇజ్రాయెల్ బాబీ,జోనా నరేష్,ప్రవీణ్ జోన్స్,నాతాన్, నవీన్ చింటూ,బాబీ,స్వరాజ్,కరుణ్ అల్లీపూర్, నిరంజన్,కే.నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా సంక్రాంతి సంబురాలు జరుపుకున్న కాంగ్రెస్ యువ నాయకులు అభిలాష్ రెడ్డి



ఝరాసంగం,జనవరి 16 ( పెన్ గన్ న్యూస్ ) : ఝరాసంఘం మండల మేధపల్లీ గ్రామం లో యువకులతో కలిసి యువ నాయకుడు అభిలాష్ రెడ్డి గాలిపటాలు ఎగరవేసి సంబురాలు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో మిత్రులు బొబ్బిలిగామ శివమణి పటేల్ ,మధుసూదన్ రెడ్డి , రవీందర్ సింగ్ ఠాకూర్,బంటు రాజు, మాజర్ అహ్మద్, బాగప్పా.శేఖర్,నీలకంఠం, ఖై ౦ ు దీ్ద న్ , వ ు ు జీ బ్ , న ౦ ని ౦ వా , మహేష్,నాగరాజ్,నిఖిల్,గణేష్, చింటు, దిగంబర్ రెడ్డి, సందీప్ రెడ్డి,నరసింహా రెడ్డి ,తనుష్ రెడ్డి,అవెజ్ తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డిలో ఈనెల 25న భారీ బహిరంగ సభ ప్రదర్శనలో పాల్గొనండి



సంగారెడ్డి,జనవరి 16 ( పెన్ గన్ న్యూస్ ) : సంగారెడ్డి పట్టణంలో తొలిసారిగా జరుగుతున్న సిపిఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర 4వ మసభలను జయప్రదం చేయాలని, ఈ సందర్భంగా జనవరి 25న సంగారెడ్డిలో జరిగే భారీ బహిరంగ సభ–ప్రదర్శనలో వేలాదిగా ప్రజలు పాల్గొనాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు అన్నారు. సిపిఎం ప్రతినిధి బృందంతో కలిసి బహిరంగ సభ పోస్టర్ను కేవల్ కిషన్ భవన్లో విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ మహాసభల సందర్భంగా ఈ నెల 17న జిల్లావ్యాప్తంగా పార్టీ జెండా ఆవిష్కరణలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ నెల 25న సంగారెడ్డి ఐ బి నుండి జరిగే భారీ ప్రదర్శన బహిరంగ సభ లో సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బృందాకరత్, బీవీ రాఘవులు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు తో పాటు సిపిఎం జాతీయ, రాష్ట్ర నాయకులు హాజరుకానున్నారని తెలిపారు. జిల్లాలో సిపిఎం బలమైన కార్మిక, కర్షక, రైతాంగ పోరాటాల నిర్వహించి ప్రజల మద్దతు పొందిందన్నారు. ఇప్పటికే సిపిఐ(ఎం) విధానాలు, పోరాటాలు, ఎర్రజెండా గొప్పదనాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళి మహాసభల ప్రచారం చేస్తున్నామని తెలిపారు. ప్రజలు ఎర్రజెండా మహాసభలకు సహకరిస్తున్నారని తెలిపారు. బూర్జువా పార్టీలకు భిన్నంగా ప్రత్యామ్నాయ విధానాలతో సిపిఎం పని చేస్తుందన్నారు. రాబోయే కాలంలో మరిన్ని సమరశీల పోరాటాలు సాగించే దిశగా మహాసభల్లో నిర్ణయాలు తీసుకుంటమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు అడివయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బీరం మల్లేశం, మానిక్, సాయిలు, నర్సింలు, నాయకులు కృష్ణ, భూషణం, కొండల్ రెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.


## ప్రమాదాలకు గురికాకుండా పతంగులు ఎగిరేయాలి




రాయికోడ్,జనవరి 16 ( పెన్ గన్ న్యూస్ ) : సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల పరిధిలోని అల్లాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు సురేష్ సంక్రాతి పండుగ సందర్భంగా బుధవారం కనుమ నాడు గ్రామం లోని చిన్నారులకు తన సొంత ఖర్చులతో పతంగులను పంపిణి చేశారు.ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ పిల్లలు అందరు ఆహ్లాదకర వాతావరణంలో, విశాలమైన ప్రదేశంలో ఎలాంటి ప్రమాదాలకు గురికాకుండా పతంగులను ఎగిరేయాలని అన్నారు.

## రాధాకృష్ణ రంగవల్లి ముగ్గులు, అందర్నీ ఆకర్షించే డిజైన్లు

**- లావణ్య మహాదేవరావు**




నారాయణఖేడ్,జనవరి 16 ( పెన్ గన్ న్యూస్ ) : ఆ నింగిలో రంగులు హరివిల్లు నేలకు తాకిందా అన్నట్లు వాకిట్లో రంగురంగుల ముగ్గులు .. ఆ ముగ్గులకు మరింత అందం తెచ్చే మధ్యలో గొబ్బెమ్మలు .. వేరసి సంక్రాంతి సంబరాలు. సాధారణంగా సంక్రాంతి పండుగ అనగానే గుర్తొచ్చేది ముగ్గులు. నారాయణఖేడ్ పట్టణంలో సాయిబాబా కాలోని కి చెందిన లావణ్య మహాదేవ్ రావ్ ఇంటి వాకిట్లో రాధాకృష్ణ రంగవల్లిక ముగ్గులు వేసి అందర్నీ ఆకర్షించాయి.సంక్రాంతి పండుగలో మూడో రోజు కనుమకు ప్రత్యేక స్థానం ఉంది. కనుమను ప్రధానంగా పశువులకు అంకితం చేస్తారు. రైతుల తోడుగా ఉంటూ ఏడాది పొడవునా శ్రమించే పశువులను ఈరోజు స్నానం చేయించి, రంగులు అద్దుకుని, పూలతో అలంకరిస్తారు. పశువులను పూజించడం ద్వారా వాటి సహాయానికి కృతజ్ఞతలు తెలియజేయడం ఆనవాయితీగా కొనసాగుతుంది. కనుమ రోజు మినప వడలు, నాటుకోడి పులుసు వంటి ప్రత్యేక వంటకాలు తప్పనిసరిగా తయారు చేస్తారు. గ్రామాల్లో ప్రతి ఇంటి పొగతో, ఈ రోజుకు సంబంధించి ఒక ప్రత్యేకత కనిపిస్తుంది. ఈ రోజు కాకులు కూడా కదలవని నానుడి ఉంది. కనుమ రోజున ప్రయాణం చేయకూడదనే ఆచారం వెనుక, ఒకరితో ఒకరు సమకాలీనంగా ఉండాలని, ఆనందంగా సమయం గడపాలనే ఉద్దేశం ఉంది. కనుమ రోజున తెలుగు వారు రథం ముగ్గు వేయడం విశేషమైన సంప్రదాయం.ఈ రథం ముగ్గుకు సంబంధించి పురాణగాథలు చాలా ఉన్నాయి. రథం ముగ్గు ద్వారా మనిషి శరీరాన్ని రథంగా, దానిని నడిపేవారిని దైవమని భావిస్తారు. ఈ దేహమనే రథాన్ని సరైన దారిలో నడిపించమని దైవాన్ని ప్రార్థించడం ఈ ఆచారం వెనుక తాత్పర్యం. బలిచక్రవర్తి కథ ప్రకారం, అతనిని పాతాళంలోకి సాగనంపేందుకు రథం ముగ్గు వేస్తారని నమ్మకం. రథం ముగ్గు ఇంటి ముందు నుంచే



ప్రారంభమై, వీధిలోని ఇళ్లను కలుపుతూ వేయడం వల్ల సమాజం మొత్తం కలిసికట్టుగా ఉండాలని సందేశం ఇస్తుంది. ఈ ఆచారం గ్రామీణ ప్రాంతాల్లో మనుగడ కొనసాగిస్తున్న సంక్రాంతి ఉత్సవానికి ప్రత్యేక ఆకర్షణ. కనుమకు సంబంధించిన ఈ సంప్రదాయాలు రైతుల జీవన విధానానికి అంకితం కాగా, పండుగ ఆనందాన్ని సమాజం మొత్తానికి పంచే ప్రయత్నం చేస్తాయి.

## కల్లుగీత కార్మిక సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



నారాయణఖేడ్,జనవరి 16 ( పెన్ గన్ న్యూస్ ) : నారాయణఖేడ్ ఎమ్మెల్యే స్వగృహం లో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డా.పట్లోళ్ల సంజీవ రెడ్డి, జిల్లా కమిటీ రూపొందించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఖేడ్ శాసనసభ్యులు సంజీవ రెడ్డి మాట్లాడుతూ గౌడ కులస్తుల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుంది అన్నారు. కల్లుగీత కార్మికుల ఉపాధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపట్టిందన్నారు. గౌడ కులస్తుల అందరికీ ఆయన అండగా ఉంటానని అన్నారు.అనంతరం సంఘం నాయకులు ఆయనకు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బిసి సంఘం రాష్ట్ర కార్యదర్శి విగ్రాం రాజన్ గౌడ్,మాజీ వైస్ ఎంపిపి మానిక్ గౌడ్,కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అంజా గౌడ్,గౌడ సంఘం నాయకులు అశోక్ గౌడ్, రాంచెందర్ గౌడ్,విఠల్ దాస్ గౌడ్, శంకర్ గౌడ్,సంఘం ఖేడ్ డివిజన్ గౌరవ అధ్యక్షులు నరసింహా గౌడ్,అధ్యక్షులు భూమా గౌడ్,మనూర్ మండల బాధ్యులు శ్రీనివాస్ గౌడ్,రాంచెందర్ గౌడ్,డా.బాలా గౌడ్,లక్ష్మా గౌడ్,ప్రభాకర్ గౌడ్,శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## హమాలీ కాలనీ పెద్దమ్మ మందిరం ఆవరణలో పలింకార్ సంతోష్ ఆధ్వర్యంలో ముగ్గుల పోట్టీలు

జహీరాబాద్,జనవరి 16 ( పెన్ గన్ న్యూస్ ) : సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణ పరిధిలోని హమాలీ కాలనీ లో మహిళ సాధికారతకు సమానత్వం కోసం బీజేపీ నాయకుడు పలింకార్ సంతోష్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు.సంక్రాంతిని పురస్కరించుకొని బుధవారం నిర్వహించిన ముగ్గుల పోటీల్లో హమాలీ కాలనీ మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ నాయకులు శ్రీనివాస్ గౌడ్, సుధీర్ బండారి, మఠం విశ్వనాధ్ స్వామి, శ్రీనివాస్ గుప్తా, అర్చనా శారద, అంజలి బెల్కేరి, విశ్వనాథ్ యాదవ్ లు పాల్గొని గెలుపొందిన మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు, హమాలీ కాలనీ వాసులు పాల్గొన్నారు.



## వాలీబాల్ టోర్నమెంట్ లో సత్తా చాటిన ధర్మాపూర్ టీం



రేగోడ్,జనవరి 16 ( పెన్ గన్ న్యూస్ ) : సంగారెడ్డి జిల్లా రేగోడ్ మండలం లింగంపల్లి(టీ )గత రెండు రోజుల నుండి జరిగిన కీ "శే "బగిలి హన్మప్ప (మాజీ సర్పంచ్ ) స్మారక వాలీబాల్ టోర్నమెంట్ ను వారి కుమారులు బగిలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ యొక్క టోర్నమెంట్ ఫైనల్ లో ధర్మాపూర్ గ్రామానికి చెందిన ప్రవీణ్ పాటిల్ ఆధ్వర్యంలో పాల్గొన్న బస్వరాజ్ ముదిరాజ్ టీమ్ ప్రథమ బహుమతి 20111 ని గెలుపొందడం జరిగింది.ఇట్టి బహుమతిని స్థానికి మండల ఎస్సై చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మచేందర్, కిష్టయ్య, అనిల్ కుమార్, శాదుల్ తదితరులు పాల్గొన్నారు.

# గంగోజిపేట్ లో సంక్రాంతి సంబరాలు



అందోల్,జనవరి 16 ( పెన్ గన్ న్యూస్ ) : సంక్రాంతి సంబరాలలో బాగంగా గంగోజిపేట్ గ్రామంలో జిల్లా ఎస్సి ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ కాశపాగ ఇమ్మయ్యఆధ్వర్యంలో వాలి బాల్ పోటీలు నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన ఎస్సి బిసి మైనారిటీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈ సందర్భంగా నిర్వహించిన పోటీలను ఇమ్మయ్య టాస్ వేసి ప్రారంభించారు,ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ బాలాగౌడ్ మాజీ విద్య కమిటీ ఛైర్మన్ కుమ్మరి అశోక్ డీలర్ గంగాదరి ప్రసాద్. గ్రామ ప్రజలు యూసుఫ్ కుమ్మరి శ్రీకాంత్. శివరాజ్. ముత్యాలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


# మెట్పల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై ఏ సి బి దాడులు

**- రూ 5000 లంచం తీసుకుంటూ ఏ సి బి కి చిక్కిన ఔట్ సోర్సింగ్ ఉద్యోగి రవి**



జగిత్యాల,జనవరి 16 ( పెన్ గన్ న్యూస్ ) : ఇబ్రహీంపట్నం మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన సుంకె విష్ణు తన భూమి మార్ట్ గేజ్ కోసం ఇటీవల సబ్ రిజిస్ట్రార్ అసీఫొద్దీన్ ను సంప్రదించాడు.. భూమి మార్టేజ్ చేసేందుకు 10 వేల రూపాయలు ఇవ్వాలని రవి డిమాండ్ చేయగా చివరకు రూ. 5000 ఇచ్చేందుకు అంగీకారం కుదిరింది.ఔట్ సోర్సింగ్ ఉద్యోగి రవికి 5000 రూపాయలు లంచం ఇస్తుండగా ఏసీబీ అధికారులు పట్టుకుని సబ్ రిజిస్టార్ అసీఫోద్దీన్, ఔట్సోర్సింగ్ ఉద్యోగి రవి తో డాక్యుమెంట్ రైటర్ రవి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఏసీబీ అధికారులు తెలిపారు.

# డిల్లీలో కాంగ్రెస్ పార్టీ కొత్త కేంద్ర కార్యాలయం ప్రారంభ వేడుక పాల్గొన్న ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్



నారాయణ ఖేడ్,జనవరి 16 ( పెన్ గన్ న్యూస్ ) : ఢిల్లీ లో కాంగ్రెస్ పార్టీ నూతన కార్యక్రమం ను కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే,సోనియా గాంధీ,ఎంపీ రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమం తెలంగాణ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,మంత్రి దామోదర్ రాజానర్సింహా, జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ , కొప్పుల రాజు, వంశీ చందర్ రెడ్డి,గిడుగు రుద్రరాజు, ఎంపీ మల్లు రవి,ఎంపీ రఘు వీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.















Printed,Published and owned by Thallamalla Yadagiri,Printed at Jyothi Printers,Flat No.5-8-339,Shams nagar,B.T.S Dist - Nalgonda,Pin-508001, Telangana, Phone No: 9441284927,9701678784 Mail id : pengannews@gmail.com,RNI Regn No TELTEL /2015/61272